విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అదనపు కలెక్టర్

సన్న బియ్యం నాణ్యతా ప్రమాణాలను పాటించాలి

సుల్తానాబాద్ రూరల్, ఆగస్టు 23: విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కింద అందించే సన్న బియ్యంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ అ సూచించారు. సుల్తానాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం అదనపు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాలతో జిల్లాలో వివిధ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ పాఠశాలాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహిస్తూ విద్యార్థులకు అందిస్తున్న సన్నబియ్యం నాణ్యతను పరిశీలిస్తు న్న ట్లు తెలిపారు. విద్యార్థులతో కలిసి భోజ నం చేసి సన్న బియ్యం నాణ్యత పై సం తృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, ఉన్నారు.

వేర్వేరు కేసుల్లో నిందితుల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ కృష్ణ

సుల్తానాబాద్‌రూరల్, ఆగస్టు 23: ఇటీవల జరిగిన రెండు వేర్వేరు ఘటనల్లో నిందితులను అరెస్టు చేసినట్లు పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ వెల్లడించారు. సుల్తానాబాద్ ఠాణాలో శుక్రవారం ఏసీపీ వివరాలు వెల్లడించారు. ఓదెల మండలంలోని కొలనూర్‌కు చెందిన మాజీ హోంగార్డు మాటూరి విజయ్ ఈ నెల 21న హత్యకు గురయ్యాడు. అదే రోజు రాత్రి దాదాపు 10 గంటల సమ యంలో మాటూరి విజయ్ కొలనూరు లోని మదనయ్య షాపు వద్దకు వెళ్లాడు. అక్కడే ఉన్న పల్లె శ్రీకాంత్ ఇక్కడ మూత్రశాలలు ఎక్కడు ఉన్నాయని విజయ్‌ని అడిగాడు. ఇక్కడ లేవని చెప్పగా ఇరువురి మధ్య గొడవ జరిగింది. దీంతో శ్రీకాంత్ విజయ్‌పై దాడికి దిగాడు. రోడ్డు పైకి తీసుకొని వచ్చి పదునైన ఆయుధం తో దాడి పొడిచి చంపేశాడు. అనంతరం శ్రీకాంత్ పారిపోయాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లే సరికి విజయ్ చనిపోయాడు. ఈ నెల 23న తెల్లవారుజామున శ్రీకాంత్ ఇంటికి వెళ్లి డబ్బులు తీసుకుని హైదరాబాద్ వెళ్తున్నాడనే సమాచారం అంది నట్లు తెలిపారు. ఈ మేరకు సుల్తానా బాద్ సీఐ సుబ్బారెడ్డి, పొత్కపల్లి ఎస్ఐ తో పాటు సిబ్బందితో కలిసి ఇంటి వద్ద నిందితుడిని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుడి నుంచి హత్యకు వాడిన ఆయుధం, బైక్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

వైద్యుడిపై దాడి ఘటనలో ఏడుగురు అరెస్టు

కాల్వశ్రీరాంపూర్ పీహెచ్‌సీ డాక్టర్ బూసనవేన మహేందర్‌పై జూలై 30న దాడి చేసిన ఘటనలో ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఏసీపీ కృష్ణ తెలిపారు. జూలై 30న డాక్టర్ మహేందర్ త సేహ్నితులు ప్రకాశరావు, మహేశ్‌లతో కలిసి దవఖాన నుంచి ఇంటికి కారులో వెళ్తుతుండగా బూర్గుపల్లి-మంగపేట శివారులో గుర్తు తెలియని వ్యక్తులు కారును అడుకుని దాడి చేశారు. ఈ దాడిపై కాల్వశ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామా ని కి చెందిన ఏఎన్ఎం కాసిపాక విజయ పై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసుల కు ఫిర్యాదు చేశారు. ఏఎన్ఎం విజయ కొంత కాలంగా విధులకు సరిగా హాజరు కాకపోవడంతో డాక్టర్ మందలించాడు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించాడు. దీంతో విజయ ఈ విషయాన్ని తనకు పరిచయమున్న అన్నం కృష్ణకు తెలిపింది. ఇద్దరూ కలిసి వైద్యుడిపై దాడి చేయాలని పథకం వేశారు. తమ స్నేహితులను పిలిపించు కొని దాడికి పాల్పడ్డారు. దాడి సమయం లో జనాలు పోగవడంతో నిందితులు పరారయ్యారు. నిందితులను పట్టుకు నేందుకు సుల్తానాబాద్ సీఐ ఆధ్వర్యం లో పెద్దపల్లి ఏసీపీ పర్యవేక్షణలో మూ డు బృందాలను ఏర్పాటు చేశారు. నిందితులు కాసిపాక విజయ, అన్నం కృష్ణ, బాలాజీ, కోరడ్ల రఘవర్ధన్ రెడ్డి, మామిడాల లవణ్ కుమార్, హిమాయత్, దా రంగుల సాగర్, బొక్కల ఆదిత్య నింది తు లుగా గుర్తించామని పేర్కొన్నా రు. ఈ నెల 5న ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. ప్రధాన నిందితులైన విజయ, కృష్ణ ఈ నెల 22న గంగారాం ఎక్స్ రోడ్ వద్ద వాహనాల తనిఖీల్లో పట్టుబడినట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★కలింనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

భూ సేకరణ నోటిఫికేషన్ విడుదల చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి టౌన్ : పేషంట్లతో మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ఆగస్టు23: ఎన్టీసీపీలోని తెలంగాణ పవర్ ప్లాంట్ స్టేజ్-2 యాష్ డైక్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నోటిఫికేషన్ పకడ్బందీగా విడుదల చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. ఎన్టీపీసీ భూ సేకరణ పై కలెక్టరేట్‌లో శుక్రవారం అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంతర్గాం మండలం మొగల్ పహాడ్‌లో తెలంగాణ పవర్ ప్లాంట్ స్టేజ్ -2 యాష్ డైక్ నిర్మాణానికి అవసరమైన 600 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ భూ సేకరణ చట్టం 2013 ప్రకారం విడుదల చేయాలన్నారు. ఎన్టీపీసీ ద్వారా టోపోగ్రాఫికల్, జియో టెక్నికల్ సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎన్టీపీసీ సేకరించిన 9543 ఎకరాల భూమి మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో బీ గంగయ్య , సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి పై సమీక్ష

రామగుండం కార్పొరేషన్‌లో మంజూరు చేసిన అభివృద్ధి పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి పై కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జేఅరుణ శ్రీతో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో టీయూఎఫ్‌డీఐడీసీ నిధు లపై సమీక్షించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనుల వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరంలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకున్న రోడ్లు, డ్రైన్లు, లైటింగ్ అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో గ్రౌండ్ చేయాలని, వాటిని సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా అధికారులు కృషి చేయాలన్నారు. సమావేశంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా సేవలందించాలి

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 23: పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు కార్పొరేట్ వైద్యానికి ధీటుగా ప్రజలకు ప్రభుత్వ హాస్పిటళ్లలో నాణ్యమైన వైద్య సేవలందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష డాక్టర్లను ఆదేశించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవల వివరాలు తెలుసుకునేందుకు శుక్రవారం తనిఖీ చేశారు. సాధరణ వార్డు, ఆపరేషన్ థియేటర్, ఐసీయూలను పరిశీలించారు. చికిత్స పొందుతున్న పేషంట్లను వైద్యసేవలపై ఆరా తీశారు. వైద్యులు సమయానికి దవాఖానకు రావాలని, ఇన్ పేషంట్స్ ఎంత మంది ఏలాం టి సమస్యలతో వస్తున్నారో..ఏ మండలం నుండి సీజనల్ వ్యాధులతో వస్తున్నారో.. వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం దవాఖాన ప్రాంగణంలో ఆయుష్ కేంద్రంలో చేపట్టిన పనులను తనిఖీ చేశారు. ఇక్కడ దవాఖాన డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన పుట్ట మధు

రామగిరి, ఆగస్టు 23: మండలంలోని సెంటినరీకాలనీలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వేగోలపు రాజ కొమురయ్య కుమారుడు యువరాజ్ వివాహ వేడుకకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించారు.

గురుకుల విద్యాలయం తనిఖీ

ధర్మారం,ఆగస్టు23: మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని ఎంపీడీవో ఐనాల ప్రవీణ్ కుమార్ తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ దేవసేనతో కలిసి వంట గది, సరుకుల స్టాక్ వివరాలు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,వ్యక్తిగత శుభ్రతను పాటించాలని సూచించారు. విద్యాలయ ఆవరణలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఈపీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కే రమేశ్, ఈజీఎస్ ఏపీవో రవి,జీపీ కార్యదర్శి సతీశ్ పాల్గొన్నారు.

కొత్తపల్లిలో వైద్య శిబిరం

ధర్మారం,ఆగస్టు23: మండలంలోని కొత్తపల్లిలో శుక్రవారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ జీఎన్ అరుణ ఈ వైద్య శిబిరంలో 85 మంది వృద్ధులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ అమర్‌నాథ్, డీపీఎంవో విద్యాసాగర్, ఫార్మాసిస్ట్ సురేశ్ పాల్గొన్నారు.

అవగాహన

జూలపల్లి, ఆగస్టు 23 : మండల కేంద్రంలో శుక్రవారం ఫిజియోథెరపీ, ఎఫ్ ఎల్ఎన్, ఎల్ఐపీ నిర్వహణ తీరుపై ప్రభుత్వ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు, నైపుణ్యాలు పెంపొందించడానికి పరీక్షల నిర్వహణ గురించి వివరించారు. అలాగే హైదరాబాద్‌లోని నిజాం దవాఖానకు చెందిన డాక్టర్లు సంతోష్, రమేశ్ ఫిజియోథెరపీపై అవగాహన కల్పించారు. ఇక్కడ ఎంఈవో కవిత, ఎంఎన్‌వో సరస్వతి, సీఎన్‌వో లక్ష్మణ్, ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, ఆదర్శ, కస్తూర్బాగాంధీ ప్రత్యేకాధికారులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలుపరిష్కరించాలి

జీఎంకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

గోదావరిఖని, ఆగస్టు 23: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, ఆర్జీ-2 ప్రెసిడెంట్ కమటం సందీప్ సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం జీఎంను కలిసి నాయకులు కార్మికులకు ఉద్యోగ భద్రత, ఆదివారం పనిచేస్తున్న కార్మికులకు డబల్ మాస్టర్, కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం, కంపెనీ లాభాల వాటలో కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాట ఇవ్వాలన్నారు. సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న వారికి హైస్కూల్డ్ వేతనాలు, దవాఖానలో పనిచేస్తున్న వారికి రెస్ట్ సౌకర్యం కల్పించాలని వారు వివరించారు.

యువకుడి ఆత్మహత్య

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 23: పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన పేరం మనోజ్‌కుమార్ (30) అప్పుల బాధతో శుక్రవారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకున్నాని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపా రు. ఓ ప్రైవేట్ కంపెనీలో బిల్డింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించే మనోజ్‌కుమార్ కుటుంబ పోషణకు అప్పులు చేశాడు. చేసిన అప్పులు తీర్చే క్రమంలో కొంత జాప్యమైంది. దీంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించిన్నట్లు వివరించారు. మృతుడి స్వగ్రామం నెల్లూరు జిల్లాలోని చిత్ర గుంట. మృతుడికి భార్య రమ్య ఉన్నది. తండ్రి సుబ్బారాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సింగరేణి ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

గోదావరిఖని, ఆగస్టు 23: కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వచ్చిన తెలుగు ఉపాధ్యయుడు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో అతడిపై సస్పెన్షన్ వేటు చేస్తూ సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉపాధ్యాయుడు పోలీసుల ఆదుపులో ఉన్నారని, తక్షణమే ఇతనిపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించామని సింగరేణి ఎడ్యుకేషన్ జీఎం బీ నికోలస్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. విచారణ తర్వాత ఆరోపణలు రుజువైతే తీవ్ర చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ విషయంలో బాలికలు, వారి తల్లిదండ్రులుకు పూర్తి భరోసా ఇస్తున్నామని, అలాగే ఇలాంటి ఉదంతాలు పునరావృతం కాకుండా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సత్పవర్తన లేని ఉపాధ్యాయులు పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థుల భద్రతకు యాజమాన్యం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఖని ప్రభుత్వ దవాఖానలో సౌకర్యాలు కల్పించాలి

మంత్రితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 23: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ దవాఖానలో సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ నరసింహను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి ఎమ్మెల్యే వైద్యసేవలపై చర్చించారు. దవాఖానలో పూర్తిస్థాయిలో వసతులు, సేవలను మెరుగుపరుచాలన్నారు. ల్యాబ్ డయోగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటు, వైద్యుల సంఖ్య పెంచి కొరత లేకుండా చూడాలన్నారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఓటరు జాబితాను సవరించాలి

కమాన్‌పూర్, ఆగస్టు 23 : ప్రతి బూత్ లెవల్ అధికారి ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను సవరించాలని తహసీల్దార్ ఆరిఫొద్దీన్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులకు మాస్టర్ ట్రైనర్ కే శ్రీనివాస్ ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. ప్రతి ఇంటికి సర్వే నిర్వహించి, ఓటు హక్కులో ఏమైనా తప్పులుంటే, వాటిని ఫారం-8 ద్వారా సరి చేయాలని కోరారు. ఓటరు జాబితాలో ఎవరైనా చనిపోయిన వ్యక్తిని గుర్తిస్తే, ఫారం-7లో నమోదు చేయాలని తహసీల్దార్ సూచించారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారిని గుర్తించి నూతన ఫారం నెంబర్ -6 నమోదు చేయాలన్నారు. యాప్‌పై ప్రతి ఒక్క బీఎల్‌వోకు అవగాహన ఉండాలన్నారు. బూత్ స్థాయి అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఇక్కడ సీనియర్ అసిస్టెంట్ సతీశ్, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ తదితరులున్నారు.

ముత్తారం, ఆగస్టు 23: తహసీల్దార్ సుమన్ మండలంలోని బీఎల్వోలతో ఓటరు జాబితా సవరణ సమీక్ష నిర్వహించారు. రానున్న ఎన్నికల సందర్భంగా వార్డుల వారీగా వివరాలను పొందుపరచాలన్నారు. మాస్టర్ ట్రైనర్ శ్రీధర్ వారికి పలు సలహాలు సూచనలు చేశారు. ఇక్కడ డిప్యూటి తహసీల్దార్ షఫీ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ భవాని ప్రసాద్, గిర్ధావర్ శ్రీధర్ పాల్గొన్నారు. మచ్చుపేట, లక్కారం, ఖాసిపల్లి, పోతారంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీడీవో సురేవ్ సందర్శించి అంగన్ వాడీ టీచర్లకు ఓటర్ జాబితాపై అవగాహన కల్పించారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలు ప్రారంభం

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అధికారులు

పాలకుర్తి, ఆగస్టు 23: మండలంలోని పలు పాఠశాలల స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ శుక్రవారం బసంత్‌నగర్ ఐఎంఎస్ క్రీడాప్రాంగణంలో ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అనంతరం మండలస్థాయి క్రీడాకారులను ఎంపికచేశారు. బసంత్‌నగర్ హైస్కూల్ హెచ్.ఎం. గాయిత్రిదేవీ, ఐఎంఎస్ ప్రిన్సిపాల్ మహేంద్రన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 23: మహిళలు రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్స్ లిటరసీ సంధ్యారాణి అన్నారు. రాఘవాపూర్‌లో శుక్రవారం శ్రీ వినాయక గ్రామైక్యసంఘం ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడారు. సమాజంలో రోజురోజుకూ ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుందని ఆడపల్లలకు, మహిళలకు భద్రత లేని కారణంగా వారి సంఖ్య నిత్యం తగ్గుముఖం పడుతూ వస్తున్నదన్నారు. ఆడపిల్లల విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వారికి గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గురించి తెలిసి ఉండేలా పెంపకంలోనే తల్లిదండ్రులుగా నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆడపిల్లలు మహిళల రక్షణకు సంబంధించి అత్యవసర వేళల్లో ఉపయోగపడే విదంగా హెల్ప్‌లైన్ నంబర్లు 181,1098తోపాటు సీనియర్ సిటిజన్ 14567 దివ్యాంగులకు 155326 లను వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్టు జె. సుచరిత, స్వప్న, సీసీ కృష్ణ. సీఏ పద్మ, అధ్యక్షురాలు మాధవి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్స్ లిటరసీ సంధ్యారాణి

GNNS - KRISHI VIGYAN KENDRA
JAMMIKUNTA, Dist: KARIMNAGAR (Telangana State)-505122.
Applications are invited to the Vacant Post (1) - **STENOGRAPHER (Grade-III)** under Scheme of Krishi Vigyan Kendra, Jammikunta Dist Karimnagar (NGO) and Position **Co-terminus with the scheme.** For Full details please visit our Website www.kvkkarimnagar.org or sent e- mail to kvkkarimnagar@gmail.com.
Last date of receipt of Applications within 10 days from the date of Advertisement
Sd/- **P. Vijay Gopal Reddy,** General Secretary
GNNS-Krishi Vigyan Kendra, Jammikunta, Dist: Karimnagar (TS)

మడ్డి ఎల్లయ్యను అరెస్ట్ చేయాలి

మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని, ఆగస్టు 23: సింగరేణి కార్మికురాలు జనగామ స్వప్నపై దాడికి పాల్పడిన ఏఐటీయూసీ నాయకుడె మడ్డి ఎల్లయ్య గౌడ్, అతని అనుచరులను అరెస్ట్ చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గుర్తింపు కార్మిక సంఘంగా కొనసాగుతూ కార్మిక పక్షాన ఉండాల్సిన ఏఐటీయూసీ నాయకులు మహిళా కార్మికురాలపై ఎల్లయ్యగౌడ్, అతని అనుచరులు ఇటీవల ఇష్టానుసారంగా దూషించి దాడి చేయడం సిగ్గు చేటని విమర్శించారు. ఇక్కడ సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు రియాజ్ అహ్మద్, ఐ కృష్ణ, ఎం పోచమల్లు, జైపాల్‌సింగ్, ఈ రాజేందర్, నాయకులు దావు రమేశ్, రామచందర్, డీ మల్లేష్, స్వామి, నరేశ్, ఎట్ల రవికుమార్, ఎం రాయమల్లు, శేఖర్, రాయ పోషం, ఎస్ ప్రసాద్ ఉన్నారు.

సీపీఐ జాతీయ కార్యదర్శికి ఫిర్యాదు

కోల్‌సిటి, ఆగస్టు 23: దళిత మహిళా కార్మికురాలిపై దాడికి పాల్పడిన ఏఐటీయూసీ నాయకుడు మడ్డి ఎల్లయ్యపై చర్యలు తీసుకోవాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం పక్షాన సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డిలకు ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లాలో జరుగుతున్న సీపీఐ మహాసభల్లో పాల్గొన్న ఆ పార్టీ ముఖ్య నాయకులను శుక్రవారం సంఘం తరపున వరంగల్ జిల్లా ఇన్‌చార్జి సందీప్‌తో కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

నియోజకవర్గ అధ్యక్షుడిగా సాయికృష్ణ

సాయికృష్ణ

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 23: అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా పెద్దకల్వలకు చెందిన నర్ర సాయి కృష్ణ యాదవ్ నియమితులయారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్ శుక్రవారం నియామకపత్రం అందజే శారు. తన నియామకానికి సహకరించిన మండల, నియోజకవర్గ, జిల్లా నాయకులకు సాయి కృష్ణయాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

మండలాధ్యక్షుడిగా జాడి శ్రీనివాస్

జాడి శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్

ధర్మారం,ఆగస్టు23: పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా సాయంపేట పీఎస్ హెచ్ఎం జాడి శ్రీనివాస్ ఎన్నికైనారు.ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎమ్మార్సీలో పీఆర్టీయూ టీఎస్ మండల శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు.సంఘం మండలాధ్యక్షుడిగా జాడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎం శ్రీనివాస్,మహిళా ఉపాధ్యక్షురాలుగా దేవి జయ, పురుషుల కార్యదర్శిగా ఎం రమేశ్ నాయక్ ఎన్నికైనట్లు ఆకుల రాజన్న ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సురేశ్, ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి,సంఘ నాయకులు దుంపేటి రాజేశం, గంకిడి వెంకటరమణారెడ్డి, దేవి రమేశ్, అత్తె రాజారాం, పిల్లలమర్రి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్

నియామకపత్రం అందజేస్తున్న ఆర్ కృష్ణయ్య

సుల్తానాబాద్‌రూరల్, ఆగస్టు 23: కాట్నపల్లికి చెందిన తాళ్లపల్లి మనోజ్ గౌడ్‌ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య శుక్రవారం హైదరాబాద్‌లో నియామకప్రతం అందజేశారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, రాష్ట్ర యువజన విభాగం కన్వీనర్ తంగెళ్లపల్లి రాజ్ కుమార్‌లకు మనోజ్ గౌడ్ కృతజ్ఞతలను తెలిపారు.

రుణమాఫీ కోసం దరఖాస్తుల వెల్లువ

దరఖాస్తులు అందజేస్త